


Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్


కామారెడ్డి

ఆదివారం, 22 సెప్టెంబర్ 2024

పేజీలు: 02

## గాంధారిలో ఒకరింట్లో దొంగతనం

గాంధారి, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్



గాంధారి మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో దొంగ తనం జరిగినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. గ్రామానికి చెందిన కుమ్మరి రంజిత్ తన కుటుంబంతో సహా ఇంటికి తాళం వేసి గురువారం సాయంత్రం వేములవాడ దర్శనానికి వెళ్ళాడు. తిరిగి శుక్రవారం సాయంత్రం ఇంటికి చేరుకోగా అప్పటికే ఇంటి తాళం పగులగొట్టి ఉండగా, ఇంట్లో బీరువాలో గల 7 తులాల బంగారం, నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుడు రంజిత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఘటన స్థలాన్ని సదాశివనగర్ సిఐ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజినేయులు మాట్లాడుతూ., గ్రామంలో ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అలాగే గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు కనపడితే కూడా పోలీసులకు తెలుపాలని అన్నారు.

## నరసింహుని హుండీ ఆదాయం లెక్కింపు.

భీమ్‌గల్, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లింబాద్రి గుట్టపై శనివారం స్వామి వారి ఆలయ హుండీ ఆదాయం లెక్కించారు. దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ విజయ రామారావు నిజామాబాదు సమక్షంలో హుండీ లెక్కించారు. స్వామి వారి గర్భాలయం లోని రెగ్యులర్ హుండీ ద్వారా రూ 801274, అన్నదానం ద్వారా రూ 762836 ఆదాయం వచ్చినట్టు అధికారి పేర్కొన్నారు. హుండీ ఆదాయం లెక్కింపులో మహిళ భక్తులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోనును సిఐఆర్ ద్వారా బాధితుడికి అందజేత

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 21

మండలంలోని ఘన్పూర్ గ్రామానికి చెందిన తోకల పోచయ్య తన ఫోను పోగొట్టుకున్నానని మాచా రెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం తో పోగొట్టుకున్న ఫోన్ ను సిఐఆర్ ద్వారా గుర్తించి శనివారం మాచారెడ్డి ఎస్సై అనిల్ పోలీస్ స్టేషన్లో అప్పగిం చడం జరిగింది.



## వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి.

♦ మొక్కలు మానవ మనుగడకు ఆధారం. ♦ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.

ఎల్లారెడ్డి సెప్టెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్



వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో శనివారం ఉదయం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులకు నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. గురుకుల వసతి గృహం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద విద్యార్థుల చదువుల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికారాన్ని అందించాలని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి రెండు మొక్కలను దత్తత తీసుకొని కాపాడాలని సూచించారు. మొక్కలతోనే మానవ మనుగడకు ఆధారం నెలకొందని ప్రతి ఒక్కరు మొక్కల పెంపకం పై శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. అనంతరం ఎల్లారెడ్డి లోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట ఆర్డిఓ ప్రభాకర్, ఎస్ సి కార్పొరేషన్ ఈడీ దయానంద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, తాసిల్దార్ మహేందర్ కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్స్ పాల్ నాగేశ్వర రావ్, వైస్ ప్రిన్సిపాల్ యం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.





## బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలి

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్తా





కామారెడ్డి జిల్లా ప్రతినిధి

సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ మరియు వ్యాపారస్తుల సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం 39 వ వార్డు పరిధిలో కాలని వాసులచే సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ., బీజేపీ సిద్ధాంతాలు వివరించి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలని, ప్రజలు సభ్యత్వం చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. సభ్యత్వంలో బీజేపీ తన రికార్డును తానే బద్దలు కొట్టుకుంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలని అన్నారు. వ్యాపారులు, సీనియర్ సిటిజన్స్ బీజేపీ వెంటనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్ లు శ్రీనివాస్, నరేందర్, నాయకులు వేణు, వీరేశం, సరోజ, అనిత, వెంకట్ రెడ్డి, రాజగోపాల్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ జంట ఆత్మహత్య...



కామారెడ్డి జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్




కామారెడ్డి జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రేమ జంట ఆత్మహత్య చేసుకోవడం స్థానికులను ఆవేదనకు గురిచేసింది. తమ ప్రేమకు పెద్దలు ఒప్పుకోకపోవడంతోనే ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. దోమకొండ మండలం అంబర్‌పేట్ గ్రామానికి చెందిన వీణ(23), కోనాపూర్ గ్రామానికి చెందిన సాయి(24) కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ గురించి ఇరు కుటుంబాలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలని ఇద్దరూ భావించారు. కానీ వీరి ప్రేమను పెద్దలు ఒప్పుకోలేదు. దీంతో మనస్థాపానికి గురయ్యారు. ఈ క్రమంలోనే శుక్రవారం సాయంత్రం కోనాపూర్‌లో చెట్టుకు ఉరివేసుకుని సాయికుమార్, అంబర్‌పేట్‌లోని తన ఇంట్లో దూలానికి ఉరేసుకుని వీణా ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఇరు కుటుంబాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. ఆత్మహత్యల సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం కోసం మృతదేహాలను స్థానిక కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

## పాఠశాలల బస్సులను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించుకోవాలి.

జిల్లా రవాణా శాఖఅధికారి కే.శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 21 :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు జిల్లా రవాణా శాఖ అధికారి కే శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఏ ఎం వి ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన బస్సు యజమాన్యాలకు మరియు పాఠశాలల ప్రిన్సిపాల్ లకు మెయింటెనెన్స్ గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ., బస్సులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రతి వారం రోజులకొకసారి గాని సర్వీసింగ్ చేయించుకోనగలరని వారు తెలిపారు. ఏఎంవీఐ పలు పాఠశాలలకు సంబంధించిన బస్సులను తనిఖీలు నిర్వహించారు. ఇలాంటి పొరపాట్లు జరిగిన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున తమ బస్సులను డ్రైవర్లకు తగిన జాగ్రత్తలు సూచించాలని రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. లేనియెడల అనుకోని సంఘటనలు జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాఠశాలల బస్సులను తగిన జాగ్రత్తలను యజమాన్యాలు తీసుకోవాలన్నారు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్టీసీ మెకానిక్స్ మరియు రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ లో కోర్ట్ ఏర్పాటు చేయాలని వినతి.



**భీమ్‌గల్, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :** కోర్ట్ కేసుల సత్వర పరిష్కారం, సౌలభ్యం కొరకు భీమ్‌గల్ లో కోర్ట్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. శనివారం హైకోర్ట్ న్యాయ మూర్తి, నిజామాబాదు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి కే. సురేందర్ జిల్లా కోర్ట్‌కి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా న్యాయమూర్తి కుంచాల సునిత పాల్గొన్నారు. వీరికి భీమ్‌గల్ న్యాయవాదులు గజ్జెల చైతన్య, సూర సురేష్ నూతన కోర్ట్ భీమ్‌గల్ లో ఏర్పాటు చేయాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. కోర్ట్ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. వినతి పత్రం స్వీకరించిన న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారు. చుట్టు పక్కల మండల ప్రజలకు ఆర్మూర్ కోర్ట్ కి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కోర్ట్ ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. ఆర్మూర్ కోర్ట్ లో భీమ్‌గల్ కేసులు పెండింగ్ చాలా ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. జనాభా పరంగా కుడా చాలా ఎక్కువగా ఉంది. నూతన మున్సిపాలిటీగా ఏర్పడింది. చుట్టూ పక్కల ఆరు మండలాలను కలుపుకొని కోర్ట్ ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు శెవ్వ అశోక్ పాల్గొన్నారు.

## గోదాం ను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 20 :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదామును బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్య దామోదర్ పరిశీలించారు. శుక్రవారం గోదాంలో నిలువ ఉన్నటువంటి ధాన్యాన్ని ఆమె పరిశీలించారు. ఆమె వెంట వైస్ చైర్మన్ శంకర్, డైరెక్టర్లు కుర్మే శ్రీనివాస్, సలీం, రవి, నాయకులు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలుకు....
# హమాలీల కొరత లేకుండా చూడాలి

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 21**



ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు హమాలీల కొరత లేకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సభ్యులు తీర్మానం చేపట్టినట్లు సింగల్ విండో చైర్మన్ మొహీనోద్దీన్ తెలిపారు. రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సొసైటీ మహాజన సభలను శనివారం కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన, సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రజలు పలు తీర్మానాలను చేపట్టారు. ధాన్యం కొనుగోలు సమయంలో హమాలీల కొరత లేకుండా చూడాలని, క్రమ పద్ధతిలో కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు అగ్గు నారాయణ, బుడ్డోళ్ల పోశెట్టి, చంద్రకళ, సావిత్రి, ఇంచార్జ్ కార్యదర్శి రాము, కార్యదర్శి ఇంద్రసేన్, రైతులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పీసీసీ అధ్యక్షులు, టీజీసీపీ ఇంచార్జ్ లకు సన్మానం.

బాన్సువాడ, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్




శనివారం హైదరాబాద్ లోని గాంధీభవన్లో నూతనంగా నియమించబడిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ దీపా దాస్ మున్సి ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొని వారికి శాలువాతో సత్కరించడం జరిగింది.

## మాజీ సర్పంచులకు సన్మానం

బిక్కనూర్, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రంలోని జెండా గల్లి హనుమాన్ యూత్ క్లబ్ సభ్యులు మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ సమీపంలో మాజీ సర్పంచులు బండి రాములు, మహిపాల్ రెడ్డి, విండో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, పట్టణానికి చెందిన న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు సుబ్బారావు లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన సందర్భంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బత్తుల నర్సింలు,,భూషణం ,ఆంజనేయులు, అంజం రమేష్, బత్తుల యాదగిరి, గడ్డం రవి, గంధం ఎల్లం, సిద్దరాములు, ఉప్పరి సాయిలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి చిన్నారులకు క్రీడా పోటీలు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 21

అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాల భాగంగా క్రీడా పోటీలను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. శనివారం మండలంలోని కిషన్ తండా అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు క్రీడా పోటీలను నిర్వహించి, బరువు కొలతలను కూడా చేపట్టారు. పిల్లలు తల్లిదండ్రులు, పిల్లలకు పుట్టినరోజు కార్యక్రమాలు మరియు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగిందని, పౌష్టికాహారం గురించి గవర్నమెంట్ డెలివరీ ల గురించి మరియు కేవలం ముర్రు పాలు గురించి మరియు తల్లిపాల విశిష్టతను తెలిపారు అన్నారు. గర్భిణీలకు శ్రీమంతాలను చేపట్టారు. గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా ఆకుకూరలు, పండ్లు, పల్లి పట్టీలు వంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులు, ఐకెపి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.